


# కొన్నాళ్లు దిద్దుబాటు!

**మ**ల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజి (ఎంసీఎక్స్)లో బంగారం, వెండి ఫ్యూచర్స్ కాంట్రాక్టుల ట్రేడింగ్ తీరును పరిగణనలోకి తీసుకుంటే ఈ రెండూ ఈ నెలలో సాంకేతికంగా కొంత దిద్దుబాటుకు లోనయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆ తరువాత పెరుగుదల మొదలు కావచ్చు. ఈ రెండు విలువైన లోహాల్లో ట్రేడింగ్ తీరుతెన్నులు ఈ విధంగా ఉన్నాయి.

**బంగారం**

ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి ఫ్యూచర్స్ కాంట్రాక్టుల్లో గత నెలలో స్థిరీకరణ చోటు చేసుకుంది. రూ. 20,924 గరిష్ఠ ధర నమోదైన అనంతరం రూ. 20,750 వద్ద ధర స్థిరపడింది. మళ్లీ పెరగడం మొదలు కావాలంటే స్వల్ప దిద్దుబాటు తప్పనిసరి. ప్రస్తుత మద్దతు రూ. 20,357. ఆనక రూ. 20,000, ఆ పైన రూ. 19,436 వద్ద కనిపిస్తోంది. రూ. 20,800 కన్నా పైకి పెరిగితే రూ. 20,980/ రూ. 21,265 ధరను నమోదు చేయవచ్చు. కోమెక్స్‌లో బంగారం 1290-1440 డాలర్ల మధ్య ట్రేడవుతోంది. దీనికి నిరోధం 1335, 1389, 1439 డాలర్ల వద్ద కనిపిస్తోంది. ఐరోపా దేశాల్లో ఉన్న ఆర్థిక బలహీనతలు బంగారంపై పెట్టుబడిని ఆకర్షణీయంగా మార్చుతున్నాయి.

**వెండి:** వెండి మార్చి నెల ఫ్యూచర్స్ కాంట్రాక్టులు గత నెలలో 7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. రూ. 46,383 వద్ద గరిష్ఠ ధర నమోదై, రూ. 46,217 వద్ద స్థిరపడింది. మళ్లీ పెరుగుదల ప్రారంభం కావాలంటే కొంత దిద్దుబాటు తప్పదు. రూ. 43,785 వద్ద దీనికి గట్టి మద్దతు ఉంది. రూ. 46,800 వద్ద నిరోధం ఎదురవ్వవచ్చు. ఆ పైన రూ. 47,515 వరకూ ఎగబాకవచ్చు. కోమెక్స్ వెండి శ్రేణి 24-35 డాలర్ల మధ్య కనిపిస్తోంది. 31.94, 32.95, 34.92 డాలర్ల వద్ద నిరోధం ఉంటుంది.

*– ఆర్ఎల్‌పీ కమోడిటీ అండ్ డెరివేటివ్స్*